www.eenadupratibha.net

# BOARD OF SECONDARY EDUCATION (TELANGANA)

## SUMMATIVE ASSESSMENT – I

## TENTH CLASS GENERAL SCIENCE

## PHYSICAL SCIENCE MODEL PAPER

### PAPER – I (TELUGU VERSION)

సమయం: 2 గం.45 ని. **PART – A & B** మొత్తం మార్కులు: 40

సూచనలు:

1. మీకు ఇచ్చిన 2 గంటల 45 నిమిషాల్లో 15 నిమిషాలను ప్రశ్నపత్రం చదివి అవగాహన చేసుకోవడానికి కేటాయించారు.
2. మీకిచ్చిన జవాబు పత్రంలో పార్ట్ – A కు సంబంధించిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
3. పార్ట్ – B కు చెందిన ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్నపత్రంలో సూచించిన స్థలంలో రాసి, పార్ట్ – A కు చెందిన జవాబు పత్రానికి జతపరచండి.

సమయం: 2 గం.15 ని. **PART – A** మొత్తం మార్కులు: 35

సూచనలు:

i) పార్ట్ – A లో 3 సెక్షన్‌లు (I, II, III) ఉంటాయి.

ii) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

iii) సెక్షన్ – III లో ప్రతిప్రశ్నకు అంతర్గత వెసులుబాటు (Internal Choice) ఉంది.

### సెక్షన్ – I

సూచనలు:

i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

ii) ప్రతి ప్రశ్నకు ఒక మార్కు.

iii) ప్రతి ప్రశ్నకు 1 – 2 వాక్యాల్లో సమాధానం రాయండి. $7 \times 1 = 7$

1. ఒక గోళాకార దర్పణం వక్రతావ్యాసార్ధం 28 సెం.మీ. అయితే దాని నాభ్యంతరం ఎంత?
2. $Cl_2 + NH_3 \longrightarrow N_2 + NH_4Cl$ రసాయన సమీకరణాన్ని తుల్యం చేయండి.
3. ఒక కటక సామర్థ్యం +1.5 D అయితే ఆ కటకం ఏ రకానికి చెందింది?
4. ఆమ్ల సమక్షంలో లిట్మస్ కాగితం ఏ విధంగా మారుతుంది?
5. $NH_3$ అణువు ఆకృతి గీయండి.
6. కింది పటంలో పరావర్తనం తర్వాత కాంతి కిరణ మార్గాన్ని గీయండి.




7. ఎక్కువ పరిధిలో దృశ్యాన్ని అందించగల దర్పణమేది?

www.eenadupratibha.net

## సెక్షన్ – II

సూచనలు:

**i)** అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

**ii)** ప్రతి ప్రశ్నకు 2 మార్కులు.

**iii)** ప్రతి ప్రశ్నకు 4 – 5 వాక్యాల్లో సమాధానం రాయండి. **6 × 2 = 12**

**8.** నిజ ప్రతిబింబం, మిథ్యా ప్రతిబింబాలను పోల్చండి.

**9.** ఒకవేళ గోళాకార దర్పణాలను ఆవిష్కరించకపోతే మానవుడి జీవన సరళి ఎలా ఉండేదో ఊహించి రాయండి.

**10.** సిగ్మా బంధం, పై బంధం కంటే బలమైంది. ఎందుకో కారణాలను ఊహించండి.

**11.** కింది పట్టికను సరైన సమాధానాలతో పూర్తి చేయండి.

| మూలకం పేరు | ఎలక్ట్రాన్ విన్యాసం | గ్రూపు సంఖ్య | మూలక కుటుంబం పేరు | బ్లాకు పేరు | పీరియడ్ సంఖ్య |
|---|---|---|---|---|---|
| **Mg** | | | | | |
| **Al** | | | | | |

**12.** కుంభాకార కటకం వల్ల బిందురూప ప్రతిబింబం ఏర్పడే విధానాన్ని తెలిపే కిరణ చిత్రాన్ని గీయండి.

**13.** వాషింగ్ సోడా ఉపయోగాలను తెలపండి.

## సెక్షన్ – III

సూచనలు:

**i)** అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

**ii)** ప్రతి ప్రశ్నకు 4 మార్కులు.

**iii)** ప్రతి ప్రశ్నకు అంతర్గత వెసులుబాటు **(Internal Choice)** ఉంటుంది.

**iv)** ప్రతి ప్రశ్నకు 8 – 10 వాక్యాల్లో సమాధానం రాయండి. **4 × 4 = 16**

**14.** 15 సెం.మీ. వక్రతా వ్యాసార్ధం ఉన్న ఒక పుటాకార దర్పణం ఎదురుగా i) 5 సెం.మీ., ii) 10 సెం.మీ. దూరంలో ఒక వస్తువును ఉంచారు. ప్రతి సందర్భంలోనూ ప్రతిబింబ స్థానం, స్వభావం ఆవర్ధనాలను కనుక్కోండి.

**(లేదా)**

సాధారణంగా దృష్టి దోషాలు ఎన్ని రకాలు? అవి ఎలా ఏర్పడతాయి? పట సహాయంతో వివరించండి. కటకాలను ఉపయోగించి దృష్టి దోషాలను ఎలా సవరిస్తారో వివరించండి.

**15.** ఎలక్ట్రాన్ విన్యాసాన్ని వివరించడానికి దోహదపడే నియమాలను ఒక్కో ఉదాహరణతో వివరించండి.

**(లేదా)**

వేలన్సీ బంధ సిద్ధాంతం ఆధారంగా ద్విబంధం, త్రికబంధం ఏర్పడటాన్ని వివరించండి.

**16.** ఒక కుంభాకార కటక నాభ్యంతరం 'f' ని కనుక్కోవడానికి చేసే ప్రయోగానికి కావాల్సిన పరికరాల జాబితాను రాసి, నాభ్యంతరం కనుక్కోవడానికి చేసే ప్రయోగ విధానాన్ని వర్ణించండి.

**(లేదా)**

ఒక ఆమ్లం, లోహంతో చర్య జరిపినప్పుడు హైడ్రోజన్ వాయువును విడుదల చేస్తుందని చూపడానికి కావాల్సిన పరికరాల జాబితాను రాసి, ఆ ప్రయోగ విధానాన్ని వివరించండి.

**17.**




పై పటాన్ని పరిశీలించి కింద సూచించిన ప్రశ్నలకు సమాధానాలను రాయండి.

i) పతన, బహిర్గత కిరణాలను గుర్తించండి.

ii) విచలన కోణం ఏది? విచలన కోణాన్ని ఏవిధంగా గుర్తిస్తారు?

iii) ఈ పట్టకం సమబాహు పట్టకం అయితే పట్టక కోణం ఎంత?

iv) ABMNCD రేఖ దేన్ని సూచిస్తుంది?

**(లేదా)**

రెండో పీరియడ్‌లోని కొన్ని మూలకాల పరమాణు పరిమాణాలను పట్టికలో ఇచ్చారు. పట్టికను గమనించి కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

| 2వ పీరియడ్‌లోని మూలకం | F | B | Be | O | N | Li | C |
|---|---|---|---|---|---|---|---|
| పరమాణు పరిమాణం | 64 | 88 | 111 | 66 | 74 | 152 | 77 |

i) మూలకాలను వాటి పరమాణు పరిమాణాల ఆధారంగా ఆరోహణ క్రమంలో అమర్చండి.

ii) 2వ పీరియడ్‌లో జడవాయువుల ఎలక్ట్రాన్ విన్యాసానికి దగ్గరగా ఉన్న మూలకం ఏది?

iii) ఈ మూలకాలన్నింటిలో బాహ్య కక్ష్య ఏమిటి?

iv) బెరీలియం, కార్బన్‌లలో దేని పరిమాణం ఎక్కువ?

www.eenadupratibha.net

www.eenadupratibha.net

సమయం: 30 నిమిషాలు **PART – B** మొత్తం మార్కులు: 5

సూచనలు:

**i)** అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

**ii)** ప్రతి ప్రశ్నకు $\frac{1}{2}$ మార్కు.

**iii)** ప్రతి ప్రశ్నకు ఇచ్చిన నాలుగు సమాధానాల్లో సరైన సమాధానాన్ని ఎన్నుకుని, దాన్ని సూచించే అక్షరాన్ని **(A, B, C, D,)** బ్రాకెట్లలో పెద్ద అక్షరంతో రాయండి.

**iv)** దిద్దిన, చెరిపివేసి రాసిన సమాధానాలకు మార్కులు ఇవ్వరు. $10 \times \frac{1}{2} = 5$

**18.** ఒక వ్యక్తికి వైద్యుడు 2D(–Ve) కటకాన్ని వాడాలని సూచిస్తే కటక నాభ్యంతరం ఎంత? అది ఏ రకమైన కటకం? ( )

A) 50 సెం.మీ., పుటాకార B) 25 సెం.మీ. పుటాకార

C) 50 సెం.మీ. కుంభాకార D) 25 సెం.మీ. కుంభాకార

**19.** పుటాకార దర్పణం వక్రతా కేంద్రం ద్వారా ప్రయాణించే కాంతి కిరణం పతన కోణం విలువ ( )

A) 0° B) 45° C) 90° D) 180°

**20.** కుంభాకార కటకాన్ని సూక్ష్మదర్శిని తయారీలో ఉపయోగిస్తారు. ఎందుకంటే అది ( )

A) వివర్ధనం చెందిన ప్రతిబింబాన్ని ఏర్పరుస్తుంది

B) ఆవర్ధనం చెందిన మిథ్యాప్రతిబింబాన్ని, వస్తువు వైపే ఏర్పరుస్తుంది

C) వివర్ధనం చెందిన నిజ ప్రతిబింబాన్ని తెర వెనకాల ఏర్పరుస్తుంది

D) ఆవర్ధనం చెందిన నిజ ప్రతిబింబాన్ని కటకం వైపు ఏర్పరుస్తుంది

**21.** కింది తుల్య సమీకరణాల్లో సరైనదాన్ని ఎన్నుకోండి. ( )

A) $C_3H_8 + 6\,O_2 \longrightarrow 3\,CO_2 + 4\,H_2O$

B) $2\,NaOH + 2\,Zn \longrightarrow Na_2ZnO_2 + H_2$

C) $2\,Na_2CO_3 + 2\,HCl \longrightarrow 2\,NaCl + CO_2 + H_2O$

D) $2\,HCl + Zn \longrightarrow ZnCl_2 + H_2$

**22.** సమయోజనీయ బంధం ఉన్న అణువు ( )

A) NaCl B) $AlCl_3$ C) $BeCl_2$ D) $MgCl_2$

**23.** కింది ఎలక్ట్రాన్ల అమరికలో హుండ్ నియమాన్ని ఉల్లంఘించింది- ( )

A) [↑↓] [↑ | ↑ |   ] B) [↑↓] [↑↓ | ↑ | ↑]

C) [↑↓] [↑↓ | ↑ |   ] D) [↑↓] [↑↓ | ↑↓ | ↑]

**24.** స్ట్రాన్షియం క్లోరైడ్ జ్వాలా పరీక్షలో ఏ రంగు ఇస్తుంది? ( )

A) ఎరుపు B) నీలి C) ఆకుపచ్చ D) పసుపు

**25.** ఆమ్లాలు లేదా క్షారాన్ని నీటిలో కరిగించినప్పుడు ఉష్ణం- ( )

A) గ్రహించబడుతుంది B) వెలువడుతుంది

C) మార్పు ఉండదు D) సందర్భాన్ని బట్టి మారుతుంది

www.eenadupratibha.net

**26.** మోటార్ బైక్‌కు సైడ్ మిర్రర్‌గా వాడేది ( )

A) కుంభాకార దర్పణం B) పుటాకార దర్పణం

C) సమతల దర్పణం D) ఏదీకాదు

**27.** క్లోరిన్ ఉపయోగం ( )

A) నీటిశుద్ధి B) సి.ఎఫ్.సి. C) పెస్టిసైడ్స్ D) అన్నీ సరైనవే

www.eenadupratibha.net
www.eenadupratibha.net

# జవాబులు

## పార్ట్ – A

### సెక్షన్ – I

**1. ఒక గోళాకార దర్పణం వక్రతా వ్యాసార్ధం 28 సెం.మీ. అయితే దాని నాభ్యంతరం ఎంత?**

జ: నాభ్యంతరం $f = \frac{R}{2} = \frac{28}{2} = 14$ సెం.మీ.

**2. $Cl_2 + NH_3 \longrightarrow N_2 + NH_4Cl$ రసాయన సమీకరణాన్ని తుల్యం చేయండి.**

జ: $3\,Cl_2 + 8\,NH_3 \longrightarrow N_2 + 6\,NH_4Cl$

**3. ఒక కటక సామర్థ్యం + 1.5 D అయితే ఆ కటకం ఏ రకానికి చెందింది?**

జ: కుంభాకార కటకం

**4. ఆమ్ల సమక్షంలో లిట్మస్ కాగితం ఏ విధంగా మారుతుంది?**

జ: ఆమ్ల సమక్షంలో నీలి లిట్మస్ ఎర్రగా మారుతుంది. కానీ ఎర్ర లిట్మస్ రంగు మారదు.

**5. $NH_3$ అణువు ఆకృతి గీయండి.**

జ:




**6. కింది పటంలో పరావర్తనం తర్వాత కాంతి కిరణ మార్గాన్ని గీయండి.**




జ:




**7. ఎక్కువ పరిధిలో దృశ్యాన్ని అందించగల దర్పణమేది?**

జ: కుంభాకార దర్పణం

## సెక్షన్ – II

**8.** నిజప్రతిబింబం, మిథ్యా ప్రతిబింబాలను పోల్చండి.

జ:

| నిజ ప్రతిబింబం | మిథ్యా ప్రతిబింబం |
|---|---|
| i) నిజ ప్రతిబింబం ఎల్లప్పుడూ కటకానికి రెండోవైపున ఏర్పడుతుంది. | i) మిథ్యా ప్రతిబింబం ఎల్లప్పుడూ కటకానికి వస్తువు ఉన్నవైపునే ఏర్పడుతుంది. |
| ii) దీన్ని తెర మీద పట్టవచ్చు. | ii) దీన్ని తెర మీద పట్టలేం. |
| iii) వస్తువుపరంగా ఎల్లప్పుడూ తలకిందులుగా ఏర్పడుతుంది. | iii) వస్తువు పరంగా ఇది ఎల్లప్పుడూ నిటారుగా ఏర్పడుతుంది. |
| iv) నిజ వస్తువులు, నిజ ప్రతిబింబాల దూరాలను ఎల్లప్పుడూ ధనాత్మకంగా తీసుకుంటాం. | iv) మిథ్యా వస్తువులు, మిథ్యా ప్రతిబింబాల దూరాలను ఎల్లప్పుడూ ఋణాత్మకంగా తీసుకుంటాం. |

**9.** **ఒకవేళ గోళాకార దర్పణాలను ఆవిష్కరించకపోతే మానవుడి జీవన సరళి ఎలా ఉండేదో ఊహించి రాయండి.**

జ:
★ వాహనాలను నడపడంలో ప్రత్యేకించి రాత్రివేళలో నడపడం సురక్షితమయ్యేది కాదు.

★ వాహనాల హెడ్‌లైట్‌లు, టార్చిలైట్‌లు, సెర్చిలైట్‌లు ఎక్కువ దూరం కాంతిని ఇవ్వలేవు.

★ దంత వైద్యులు దంత సమస్యలను సరిగా నిర్ధారించలేరు.

★ పరావర్తన ధర్మం ఆధారంగా పనిచేసే టెలిస్కోప్‌లను నిర్మించడం సాధ్యమయ్యేది కాదు

**10.** **'సిగ్మాబంధం, పైబంధం కంటే బలమైంది' ఎందుకో కారణాలను ఊహించండి.**

జ: రెండు పరమాణువుల మధ్య బహుబంధాలు ఏర్పడినప్పుడు వాటి మధ్య ఏర్పడే మొదటి బంధం, ఆ పరమాణువుల కేంద్రకాలను కలిపే అక్షీయరేఖ వెంబడి ఆర్బిటాళ్ల అతిపాతం వల్ల ఏర్పడే సిగ్మా ($\sigma$) బంధం అవుతుంది. ఈ సిగ్మా ($\sigma$) బంధం ఏర్పడిన తర్వాత ఆర్బిటాళ్ల పార్శ్వ అతిపాతం వల్ల పై ($\pi$) బంధాలు ఏర్పడతాయి.

ఆర్బిటాళ్ల శీర్షభాగాల అతిపాతం వల్ల ఏర్పడిన సిగ్మా ($\sigma$) బంధంలో ఎలక్ట్రాన్ జంట రెండు పరమాణు కేంద్రకాల మధ్య కేంద్రీకృతమై ఉండటం వల్ల ఈ సిగ్మా ($\sigma$) బంధం బలమైందిగా ఉంటుంది. కాని పై ($\pi$) బంధం సిగ్మా బంధంతో పోల్చినప్పుడు బలహీనమైంది ఎందుకంటే p ఆర్బిటాళ్లు పార్శ్వంగా అతిపాతం చెందడం వల్ల అంత బలమైన బంధాలను ఏర్పరచలేవు.

**11.** కింది పట్టికను సరైన సమాధానాలతో పూర్తి చేయండి.

| మూలకం పేరు | ఎలక్ట్రాన్ విన్యాసం | గ్రూపు సంఖ్య | మూలక కుటుంబం పేరు | బ్లాకు పేరు | పీరియడ్ సంఖ్య |
|---|---|---|---|---|---|
| **Mg** | | | | | |
| ***Al*** | | | | | |

జ:

| మూలకం పేరు | ఎలక్ట్రాన్ విన్యాసం | గ్రూపు సంఖ్య | మూలక కుటుంబం పేరు | బ్లాకు పేరు | పీరియడ్ సంఖ్య |
|---|---|---|---|---|---|
| Mg | $1s^2\ 2s^2\ 2p^6\ 3s^2$ | 2(IIA) | క్షార మృత్తిక లోహాలు | s – బ్లాకు | 3 |
| A*l* | $1s^2\ 2s^2\ 2p^6\ 3s^2 3p^1$ | 13(IIIA) | బోరాన్ కుటుంబం | p – బ్లాకు | 3 |

**12.** కుంభాకార కటకం వల్ల బిందు రూపంలో ప్రతిబింబం ఏర్పడే విధానాన్ని తెలిపే కిరణ చిత్రాన్ని గీయండి.

జ:



**13.** **వాషింగ్ సోడా ఉపయోగాలను తెలపండి.**

జ: ★ గాజు, సబ్బు, కాగితం పరిశ్రమల్లో సోడియం కార్బొనేట్‌ను ఉపయోగిస్తారు.

★ బోరాక్స్ లాంటి సోడియం సమ్మేళనాల తయారీకి దీన్ని ఉపయోగిస్తారు.

★ గృహావసరాల్లో సోడియం కార్బొనేట్‌ను వస్తువులను శుభ్రపరచడానికి ఉపయోగిస్తారు.

★ నీటి శాశ్వత కాఠిన్యతను తొలగించడానికి ఉపయోగిస్తారు.

## సెక్షన్ – III

**14.** **15 సెం.మీ. వక్రతా వ్యాసార్ధం ఉన్న ఒక పుటాకార దర్పణం ఎదురుగా i) 5 సెం.మీ., ii) 10 సెం.మీ., దూరంలో ఒక వస్తువును ఉంచారు. ప్రతి సందర్భంలోనూ ప్రతిబింబం స్థానం, స్వభావం ఆవర్ధనాలను కనుక్కోండి.**

జ: **సాధన:** నాభ్యంతరం (f) $= \frac{-15}{2} = -7.5$ సెం.మీ.

**i)** వస్తు దూరం $u = -5$ సెం.మీ.

$$\frac{1}{f} = \frac{1}{v} + \frac{1}{u}$$

$$\frac{1}{-7.5} = \frac{1}{v} + \frac{1}{(-5)}$$

$$-\frac{1}{7.5} = \frac{1}{v} - \frac{1}{5}$$

$$\frac{1}{v} = \frac{1}{5} - \frac{1}{7.5}$$

$$\frac{1}{v} = \frac{7.5-5}{5 \times 7.5} = \frac{2.5}{5 \times 7.5} = \frac{1}{5 \times 3} = \frac{1}{15}$$

$\therefore\ v = 15$ సెం.మీ.

మిథ్యా ప్రతిబింబం, దర్పణం వెనుక 15 సెం.మీ. దూరంలో ఏర్పడుతుంది.

ఆవర్ధనం $= -\frac{v}{u} = -\frac{15}{(-5)} = \frac{15}{5} = 3$

ఆవర్ధిత మిథ్యా ప్రతిబింబం నిటారుగా ఏర్పడుతుంది.

**ii)** వస్తుదూరం $u = -10$ సెం.మీ.

$$\frac{1}{f} = \frac{1}{v} + \frac{1}{u}$$

$$\frac{1}{-7.5} = \frac{1}{v} + \frac{1}{(-10)}$$

$$-\frac{1}{7.5} = \frac{1}{v} - \frac{1}{10}$$

$$\frac{1}{v} = \frac{1}{10} - \frac{1}{7.5}$$

$$\frac{1}{v} = \frac{7.5-10}{10 \times 7.5} = \frac{-2.5}{10 \times 7.5} = \frac{-1}{10 \times 3} = -\frac{1}{30}$$

$\therefore\ v = -30$ సెం.మీ.

వస్తువు ఉన్నవైపే ప్రతిబింబం దర్పణం నుంచి 30 సెం.మీ. దూరంలో ఏర్పడుతుంది.

ఆవర్ధనం $m = -\frac{v}{u} = -\frac{(-30)}{(-10)}$

$= -\frac{30}{10}$

$= -3$

ఆవర్ధిత, నిజ ప్రతిబింబం తలకిందులుగా ఏర్పడుతుంది.

**(లేదా)**

**సాధారణంగా దృష్టి దోషాలు ఎన్ని రకాలు? అవి ఎలా ఏర్పడతాయి? పటం సహాయంతో వివరించండి. కటకాలను ఉపయోగించి దృష్టి దోషాలను ఎలా సవరిస్తారో వివరించండి.**

జ: **సాధారణంగా దృష్టి దోషాలు మూడు రకాలు అవి:**

1) హ్రస్వదృష్టి

2) దీర్ఘదృష్టి

3) చత్వారం

పై దృష్టి దోషాలు ఏర్పడటానికి కారణం కన్ను తన సర్దుబాటు సామర్థ్యాన్ని క్రమంగా కోల్పోవడం

**1.** హ్రస్వ దృష్టి:

★ కొందరు దగ్గరగా ఉన్న వస్తువులను చూడగలరు కాని దూరంలో ఉన్న వస్తువులను స్పష్టంగా చూడలేరు, ఇలాంటి దృష్టి దోషాన్ని హ్రస్వదృష్టి అంటారు.

★ ఈ దోషం ఉన్న వ్యక్తులకు కంటి కటక గరిష్ఠ నాభ్యంతరం 2.5 సెం.మీ. కంటే తక్కువ ఉంటుంది.

★ దూరంగా ఉన్న వస్తువుల నుంచి వచ్చే కాంతి కిరణాలు కంటి కటకం ద్వారా వక్రీభవనం చెంది రెటీనాకు ముందు ప్రతిబింబాన్ని ఏర్పరుస్తాయి.

★ హ్రస్వదృష్టి ఉన్నవారికి కొంత దూరం వరకు మాత్రమే వస్తువులు కనిపిస్తాయి. ఆ బిందువును గరిష్ఠ దూర బిందువు (M) అంటారు.







సవరణ:

★ గరిష్ఠ దూర బిందువుకు ఆవల ఉన్న వస్తువు ప్రతిబింబాన్ని గరిష్ఠ దూరబిందువు (M), స్పష్టదృష్టి కనీస దూరం (L) కు మధ్యకు తీసుకురాలిగితే ఆ ప్రతిబింబం కంటి కటకానికి వస్తువుగా పనిచేస్తుంది.




★ హ్రస్వదృష్టి లోపాన్ని తగిన నాభ్యంతరం ఉన్న పుటాకార కటకాన్ని ఉపయోగించి నివారించవచ్చు.

**2. దీర్ఘదృష్టి:**

★ దీర్ఘదృష్టి ఉన్న వ్యక్తులు దూరంలో ఉన్న వస్తువులను స్పష్టంగా చూడగలరు. దగ్గర వస్తువులను చూడలేరు.

★ దీర్ఘదృష్టి ఉన్న వ్యక్తులకు కంటి కటక కనిష్ఠ నాభ్యంతరం 2.27 సెం.మీ. కంటే ఎక్కువగా ఉండటమే దీనికి కారణం.

★ దగ్గరి వస్తువుల నుంచి వచ్చే కాంతి కిరణాలు కంటి కటకం ద్వారా వక్రీభవనం చెంది రెటీనాకు ఆవల ప్రతిబింబం ఏర్పడుతుంది.




★ వీరు (H) కనిష్ఠ దూరబిందువు దాటి ఉన్న వస్తువులను మాత్రమే చూడగలరు.

సవరణ:

★ వస్తువు కనిష్ఠ దూరబిందువుకు ఆవల ఉంటే కంటి కటకం రెటీనాపై ప్రతిబింబాన్ని ఏర్పరచగలదు. కాబట్టి కనిష్ఠ దూరబిందువు (H), స్పష్టదృష్టి కనీసదూర బిందువు (L)కు మధ్య ఉన్న వస్తువు ప్రతిబింబాన్ని గరిష్ఠ దూర బిందువుకు ఆవల ఏర్పరిస్తే ఆ వస్తువు కనిపిస్తుంది.




★ దీర్ఘదృష్టి లోపాన్ని తగిన నాభ్యంతరం ఉన్న ద్వికుంభాకార కటకాన్ని ఉపయోగించి నివారించవచ్చు.

**3. చత్వారం:**

★ సాధారణంగా వయసుతోపాటుగా కంటి సర్దుబాటు సామర్థ్యం తగ్గి కనిష్ఠ దూరబిందువు క్రమంగా దూరమై దగ్గర వస్తువులను స్పష్టంగా చూడలేకపోవడాన్ని చత్వారం అంటారు.

★ దీనికి కుంభాకార కటకాన్ని వాడి నివారించవచ్చు.

★ వయసు మళ్లడం వల్ల ఒక్కోసారి దూర వస్తువులు, దగ్గర వస్తువులు స్పష్టంగా కనిపించకపోవచ్చు.

సవరణ:

★ చత్వారాన్ని సవరించడానికి ద్వినాభ్యంతరం ఉండే కటకాలను ఉపయోగించాలి.

**15. ఎలక్ట్రాన్ విన్యాసాన్ని వివరించడానికి దోహదపడే నియమాలను ఒక్కో ఉదాహరణతో వివరించండి.**

జ: పరమాణువుల ఎలక్ట్రాన్ విన్యాసాన్ని వివరించడానికి మూడు నియమాలు ఉపకరిస్తాయి. అవి:

1. పౌలీవర్జన నియమం

2. ఆఫ్ బౌ నియమం

3. హుండ్ నియమం

**1. పౌలీవర్జన నియమం:** ఒకే పరమాణువుకు చెందిన ఏ రెండు ఎలక్ట్రాన్లకు నాలుగు క్వాంటం సంఖ్యలు సమానంగా ఉండవు.

**ఉదా:** హీలియం పరమాణువులో ఉన్న రెండు ఎలక్ట్రాన్‌లు 1s ఆర్బిటాల్‌లోనే ఉన్నాయి. కాబట్టి వాటి n, $l$, $m_l$ విలువలు సమానంగా ఉంటాయి. అంటే $m_s$ తప్పనిసరిగా వేరుగా ఉండాలి. హీలియం పరమాణువులో ఎలక్ట్రాన్‌ల స్పిన్‌లు జతకూడాలి.

జంట స్పిన్‌లు ఉండే ఎలక్ట్రాన్‌లను ↑↓ తో సూచిస్తారు. ఒక ఎలక్ట్రాన్ $m_s = +\frac{1}{2}$ అయితే రెండో ఎలక్ట్రాన్ $m_s = -\frac{1}{2}$ అవుతుంది. అంటే ఒకే ఆర్బిటాల్‌లో ఉన్న రెండు ఎలక్ట్రాన్‌ల స్పిన్‌లు వ్యతిరేక దిశలో ఉంటాయి. కాబట్టి హీలియం పరమాణువు ఎలక్ట్రాన్ విన్యాసాన్ని ఇలా [↑↓] సూచించవచ్చు.

రెండు ఎలక్ట్రాన్‌ల నాలుగు క్వాంటం సంఖ్యల విలువలు

| | n | $l$ | $m_l$ | $m_s$ |
|---|---|---|---|---|
| మొదటి ఎలక్ట్రాన్ | 1 | 0 | 0 | $+\frac{1}{2}$ |
| రెండో ఎలక్ట్రాన్ | 1 | 0 | 0 | $-\frac{1}{2}$ |

**2. ఆఫ్ బౌ నియమం (ఊర్ధ్వ నిర్మాణ నియమం):** పరమాణువు భూస్థాయిలో ఉన్నప్పుడు ఎలక్ట్రాన్‌లు అతి తక్కువ శక్తి కలిగిన ఆర్బిటాల్‌లో చేరుతూ, అలా మొత్తం ఎలక్ట్రాన్‌ల సంఖ్య పరమాణు సంఖ్యకు సమానం అయ్యేవరకు నిండేలా దాని ఎలక్ట్రాన్ విన్యాసం నిర్మితమవుతుంది. దీన్నే ఆఫ్‌బౌ నియమం అంటారు. ఈ నియమం ప్రకారం పరమాణువులోని ఆర్బిటాళ్లలో ఎలక్ట్రాన్‌లు నిండే క్రమం ఆర్బిటాళ్ల ఆరోహణ శక్తి క్రమంలో ఉంటుంది.

ఎలక్ట్రాన్‌లు వివిధ ఆర్బిటాళ్లలో అయా ఆర్బిటాళ్ల (n + $l$) విలువలు పెరిగే క్రమంలో నిండుతాయి. ఒకవేళ (n + $l$) విలువలు సమానంగా ఉన్నట్లయితే n విలువ తక్కువగా ఉండే ఉప కర్పరాన్ని ఎలక్ట్రాన్‌లు ముందుగా ఆక్రమిస్తాయి.

పరమాణు ఆర్బిటాళ్ల శక్తిస్థాయులు ఆరోహణ క్రమంలో కిందివిధంగా ఉంటాయి.

1s < 2s < 2p < 3s < 3p < 4s < 3d < 4p < 5s < 4d < 5p < 6s < 4f < 5d < 6p < 7s < 5f............

**ఉదా:** H (Z = 1) [↑] $1s^1$

He (Z = 2) [↑↓] $1s^2$

Li (Z = 3) [↑↓] [↑] $1s^2$ $2s^1$

**3. హుండ్ నిమయం:** సమానశక్తి ఉన్న అన్ని ఖాళీ ఆర్బిటాళ్లు ఒక్కో ఎలక్ట్రాన్‌చే ఆక్రమించబడిన తర్వాతనే ఎలక్ట్రాన్‌లు జతగూడటం ప్రారంభిస్తాయి.

**ఉదా:** కార్బన్ (Z = 6) పరమాణు ఎలక్ట్రాన్ విన్యాసం $1s^2\ 2s^2\ 2p^2$. ఇందులో మొదటి నాలుగు ఎలక్ట్రాన్‌లు 1s, 2s ఆర్బిటాళ్లలోకి చేరతాయి. తర్వాతి రెండు ఎలక్ట్రాన్‌లు వేర్వేరు p ఆర్బిటాళ్లను ఆక్రమిస్తాయి. ఆ రెండు ఎలక్ట్రాన్‌ల స్పిన్ ఒకేవిధంగా ఉంటుంది.

[↑↓] [↑↓] [↑ | ↑ | ]

$1s^2$ $2s^2$ $2p_x^1$ $2p_y^1$

(లేదా)

**వేలన్సీ బంధ సిద్ధాంతం ఆధారంగా ద్విబంధం, త్రికబంధం ఏర్పడటాన్ని వివరించండి.**

జ: **i) ద్విబంధం ఏర్పడటం ($O_2$ అణువు ఏర్పడటం):**

ఆక్సిజన్ పరమాణువు ఎలక్ట్రాన్ విన్యాసం $1s^2\ 2s^2\ 2p_x^1\ 2p_y^1\ 2p_z^1$ ఆక్సిజన్ పరమాణువులో '$p_y$' ఆర్బిటాల్, మరొక ఆక్సిజన్ పరమాణువులోని '$p_y$' ఆర్బిటాల్‌తో పరమాణువు కేంద్రకాలను కలిపే అక్షీయరేఖ వెంబడి అతిపాతం చెందడం మూలంగా $p_y - p_y$ మధ్య సిగ్మా ($\sigma$) బంధం ఏర్పడుతుంది. ఒక ఆక్సిజన్ పరమాణువులో ఉండే $p_z$ ఆర్బిటాల్ వేరొక ఆక్సిజన్ పరమాణువులో ఉండే $p_z$ ఆర్బిటాల్‌తో పార్శ్వ అతిపాతం చెందడం వల్ల పరమాణువు కేంద్రకాలను కలిపే అక్షీయరేఖకు లంబంగా $p_z - p_z$ మధ్య పై($\pi$) బంధం ఏర్పడుతుంది. ఈ విధంగా ఆక్సిజన్ అణువులోని రెండు పరమాణువుల మధ్య ద్విబంధం ఏర్పడుతుంది.




**ii) త్రికబంధం ఏర్పడటం ($N_2$ అణువు ఏర్పడటం):**

నైట్రోజన్ పరమాణువు ఎలక్ట్రాన్ విన్యాసం $1s^2\ 2s^2\ 2p_x^1\ 2p_y^1,\ 2p_z^1$. ఒక నైట్రోజన్ పరమాణువులోని $p_x$ ఆర్బిటాల్ వేరొక నైట్రోజన్ పరమాణువులోని $p_x$ ఆర్బిటాల్‌తో అతిపాతం చెందడం ద్వారా పరమాణువుల కేంద్రకాలను కలిపే అక్షంపైన సిగ్మా ($\sigma$) $p_x - p_x$ బంధం ఏర్పడుతుంది. నైట్రోజన్ పరమాణువులో మిగిలిన $p_y, p_z$ ఆర్బిటాళ్లు వేరొక నైట్రోజన్ పరమాణువులోని $p_y, p_z$ ఆర్బిటాళ్లతో పార్శ్వ అతిపాతం చెందుతాయి. ఈ బంధాలు పరమాణువుల కేంద్రకాలను కలిపే అక్షీయరేఖకు లంబంగా ఉండే రెండు పై ($\pi$) $p_y - p_y,\ p_z - p_z$ బంధాలను ఏర్పరుస్తాయి. ఈ విధంగా $N_2$ అణువులోని రెండు నైట్రోజన్ పరమాణువుల మధ్యలో త్రికబంధం ఏర్పడుతుంది.




**16. ఒక కుంభాకార కటకం నాభ్యంతరం 'f'ని కనుక్కోవడానికి చేసే ప్రయోగానికి కావాల్సిన పరికరాల జాబితాను రాసి నాభ్యంతరం కనుక్కోవడానికి చేసే ప్రయోగ విధానాన్ని వర్ణించండి.**

జ: **ఉద్దేశం:** కటక నాభ్యంతరాన్ని కనుక్కోవడం

**కావాల్సిన పరికరాలు:** V – స్టాండు, కుంభాకార కటకం, మీటరు స్కేలు, కొవ్వొత్తి, తెర

**పద్ధతి:**

★ ఒక కుంభాకార కటకాన్ని V – స్టాండ్‌పై ఉంచాలి.

★ కటకానికి దూరంగా ప్రధానాక్షంపై ఒక వెలుగుతున్న కొవ్వొత్తిని ఉంచాలి.

★ కటకానికి రెండోవైపున ప్రధాన అక్షానికి లంబంగా ఒక తెరను ఉంచాలి.

★ తెరను, ముందుకు వెనుకకు జరుపుతూ ప్రతిబింబాన్ని తెరపై ఏర్పడేలా చేయాలి.

★ స్టాండుకు, తెరకు మధ్య దూరాన్ని కొలవాలి. ఈ విలువే ప్రతి బింబదూరం అవుతుంది.

**U – V పద్ధతి:**

★ కొవ్వొత్తి, కటకానికి 60 సెం.మీ. దూరంలో కటకం ప్రధానాక్షంపై కొవ్వొత్తి మంట ఉండే విధంగా అమర్చాలి.

★ కొవ్వొత్తిని కటకానికి 50 సెం.మీ., 40 సెం.మీ., 30 సెం.మీ. దూరాల్లో ఉంచుతూ ఈ కృత్యాన్ని చేసి ప్రతి సందర్భంలో u, v విలువలను కనుక్కుని పట్టికలో నమోదు చేయాలి.

| క్ర.సం. | వస్తు దూరం (u) | ప్రతిబింబ దూరం (v) | నాభ్యంతరం $\left(f = \frac{uv}{u+v}\right)$ |
|---|---|---|---|
| | | | |

★ u, v విలువల నుంచి ప్రతి సందర్భంలో కటక నాభ్యంతరం (f)ను కనుక్కుంటే అది స్థిరమని తెలుస్తుంది.

**(లేదా)**

**ఒక ఆమ్లం, లోహంతో చర్య జరిపినప్పుడు హైడ్రోజన్ వాయువును విడుదల చేస్తుందని చూపడానికి కావాల్సిన పరికరాల జాబితాను రాసి, ఆ ప్రయోగ విధానాన్ని వివరించండి.**

జ: **కావాల్సిన పరికరాలు:** పరీక్షనాళిక, వాయువాహక నాళం, డెలివరీ గొట్టం, గాజుతొట్టి, కొవ్వొత్తి, సబ్బునీరు, సజల HC*l*, జింక్ ముక్కలు, రబ్బరు బిరడా, స్టాండ్.

ప్రయోగ విధానం:




★ పరికరాలను పటంలో చూపిన విధంగా అమర్చాలి.

★ ఒక పరీక్ష నాళికలో 10 మి.లీ. సజల HC*l*ను తీసుకోవాలి. దానికి కొన్ని జింక్ ముక్కలను కలపాలి.

★ జింక్ ముక్కల ఉపరితలం నుంచి ఒక వాయువు వెలువడటాన్ని గమనిస్తాం.

★ పరీక్ష నాళికలో వెలువడిన వాయువును సబ్బునీటి ద్వారా పంపాలి.

★ సబ్బునీటిలో బుడగలు ఏర్పడటాన్ని గమనిస్తాం.

★ సబ్బునీటి ద్వారా వచ్చే వాయు బుడగల వద్దకు వెలుగుతున్న కొవ్వొత్తిని తీసుకురావాలి.

★ వెలువడిన వాయువును మండించినప్పుడు టప్ అనే శబ్దం రావడాన్ని గమనిస్తాం.

★ దీన్ని బట్టి వెలువడిన వాయువు హైడ్రోజన్ ($H_2$) అని చెప్పవచ్చు.

$$2\,HCl + Zn \longrightarrow ZnCl_2 + H_2 \uparrow$$

ఆమ్లం + లోహం ⟶ లవణం + హైడ్రోజన్

★ పై ప్రయోగాన్ని తిరిగి $H_2SO_4$, $HNO_3$ లాంటి ఆమ్లాలతో నిర్వహించాలి.

★ పై ప్రయోగాన్ని బట్టి ఆమ్లాలు లోహంతో చర్య జరిపి హైడ్రోజన్ వాయువును విడుదల చేస్తాయని నిర్ధారణ అవుతుంది.

**17.**




పై పటాన్ని పరిశీలించి కింద సూచించిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

i) పతన, బహిర్గత కిరణాలను గుర్తించండి.

ii) విచలన కోణం ఏది? విచలన కోణాన్ని ఏవిధంగా గుర్తిస్తారు?

iii) ఈ పట్టకం సమబాహు పట్టకం అయితే పట్టక కోణం ఎంత?

iv) ABMNCD రేఖ దేన్ని సూచిస్తుంది?

జ: i) పతన కిరణం – AB

బహిర్గత కిరణం – CD

ii) విచలనకోణం – d

పతన కిరణం, బహిర్గత కిరణాలను వెనుకకు పొడిగిస్తే అవి రెండూ 'O' వద్ద ఖండించుకుంటాయి. 'O' బిందువు వద్ద ఈ రెండు కిరణాల మధ్య కోణం విచలన కోణం 'd' అవుతుంది.

iii) 60°

iv) కాంతి కిరణ ప్రసార దిశను

**(లేదా)**

**రెండో పీరియడ్‌లోని కొన్ని మూలకాల పరమాణు పరిమాణాలను పట్టికలో ఇచ్చారు. పట్టికను గమనించి కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

| 2వ పీరియడ్‌లోని మూలకం | F | B | Be | O | N | Li | C |
|---|---|---|---|---|---|---|---|
| పరమాణు పరిమాణం | 64 | 88 | 111 | 66 | 74 | 152 | 77 |

i) మూలకాలను వాటి పరమాణు పరిమాణాల ఆధారంగా ఆరోహణ క్రమంలో అమర్చండి.

ii) 2వ పీరియడ్‌లో జడవాయువుల ఎలక్ట్రాన్ విన్యాసానికి దగ్గరగా ఉన్న మూలకాలు ఏవి?

iii) ఈ మూలకాలన్నింటిలో బాహ్య కక్ష్య ఏది?

iv) బెరీలియం, కార్బన్‌లలో దేని పరిమాణం ఎక్కువ?

జ: i) F, O, N, C, B, Be, Li

ii) Li, F

iii) L – కక్ష్య

iv) Be

## పార్ట్ – B ANSWERS

18-A; 19-C; 20-B; 21-D; 22-C; 23-C; 24-A; 25-B; 26-A; 27-D.

**రచయిత: కె. గగన్ కుమార్**

www.eenadupratibha.net
www.eenadupratibha.net